


మల్యాల: రామన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



దేశరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన గులాబీ శ్రేణులు

చొప్పదండి, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరిగి, గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ చిలుక రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్ పేర్కొన్నారు. మండలంలోని రేవెళ్లి గ్రామంలో మంగళవారం వారు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను, మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, ఉప సర్పంచ్ కొత్తకొండ కొమురయ్య, నాయకులు మావురం రంగారెడ్డి, ఎన్నం మనోహర్, కొత్తూరి రాజేందర్, బందారపు శ్రీనివాస్, చంద్రయ్య, అనిల్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



వెలిచాలలో పత్తి చేనులో మహిళా రైతులను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

**రామడుగు మండలంలో...**

రామడుగు మండలం వెలిచాల, దేశరాజ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. కాగా, వెలిచాల గ్రామంలో పత్తి చేనులో మహిళా కూలీలు స్వచ్ఛందంగా కేసీఆర్ సార్‌కే ఓటు వేస్తామని, మాకు పింఛను, కల్యాణ లక్ష్మి పథకాలు ఇచ్చాడని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలపై పాట పాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, ప్రశాంత్, ఎల్కపల్లి లచ్చయ్య, దొబ్బల మధు, గాండ్ల తిరుపతి, ఊరరి శ్రీకాంత్, గజ్జల రాకేశ్, జిల్లెల లక్ష్మణ్, జిల్లెల శ్రీనివాస్, కడె శ్రీనివాస్, వేముల శంకర్, సామల జనార్దన్, ఆకుల జగన్, దొబ్బల ప్రభాకర్, పిట్టల నర్సయ్య, అవుదరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మల్యాలలో గడపగడపకూ ప్రచారం**

మల్యాల, నవంబర్ 20: మండలంలో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్పొరేషన్, నవంబర్ 21: మానకొండూర్‌లో జరిగిన సభలో ఆటోలకు పన్ను రద్దు చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆటో కార్మికులు కిసాన్‌నగర్‌లో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక నాయకులు మాట్లాడుతూ, తమ బాధలను అర్థం చేసుకొని పన్నులు రద్దు చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్‌కు అండగా నిలుస్తామని తెలిపారు. ఈఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు పెండ్యాల మహేశ్, నాయకులు సాంబయ్య, క్రాంతి, సంపతి అశోక్, కలీం సద్దాం, నారాయణమ్మ, పులిపాక వేణు, సిరిపురం లావణ్య, సాయి, వెంకటేశ్వర్లు, చాట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్పెషల్ యాక్షన్ టీంల ఫూట్ మార్చ్

రాంనగర్, నవంబర్ 21: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వీధుల్లో మంగళవారం స్థానిక పోలీసులు స్పెషల్ యాక్షన్ టీంల ఆధ్వర్యంలో ఫూట్ మార్చ్, వాహన తనిఖీలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. ఓల్డ్ లేబర్ అడ్డా, న్యూ లేబర్ అడ్డా, విద్యానగర్, రాంనగర్, చైతన్యపురి, భాగ్యనగర్ వీధుల్లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముందస్తు చర్యల్లో పలువురు పాత నేరస్తులను ఇప్పటికే సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేశామని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే పూచికత్తు సొమ్ము జప్తు చేస్తామని, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా పూర్తి పారదర్శకతతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేలా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీలు నరేందర్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, టూటౌన్ సీఐ రాంచందర్ రావు, హెడ్ క్వార్టర్ నుంచి స్పెషల్ యాక్షన్ టీంలు, స్థానిక పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

రాంనగర్, నవంబర్ 21: కరీంనగర్ కమిషనరేట్‌లో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని, ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరుగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ మామిడాల సురేందర్, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, నవంబర్ 21: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం వేకువజాము నుంచే భక్తులు క్యూలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశం భక్తుల రద్దీని గమనిస్తూ ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ, సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, సంపత్, పోలీస్‌శాఖ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేత

కొడిమ్యాల, నవంబర్ 21: మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గ్రామానికి చెందిన కొమురవెళ్లి విజయేందర్-పద్మ దంపతులు రూ.లక్షా116 నగదును విరాళంగా అందజేశారు. ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు మంగళవారం విరాళాన్ని అందజేయగా స్వామివారిని దర్శింపచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సందర్శన



విద్యార్థితో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు

చొప్పదండి, నవంబర్ 21: మండలంలోని రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సందర్శించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘుకిశోర్, ఉపాధ్యాయులు శ్రీధర్, ఎస్ సురేందర్, సరోజ, శ్రీనివాస్, మల్లికార్జున్ ఋుష్యేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.


## రోబోటిక్స్‌పై కార్యశాల

కమాన్‌చౌరస్తా, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాల (అటానమస్), మహిళా డిగ్రీ కళాశాలల్లో సోహం అకాడమీ ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు 'రోబోటిక్స్' పై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సోహం అకాడమీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సహదేవ్ కొమరగిరి, ఎస్సారార్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, కార్యశాల శిక్షకులు జశ్వంత్, ఎన్ జస్వంత్, రమ్య, పావని, భౌతిక శాస్త్ర విభాగాధిపతి సత్యనారాయణ, నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు రాంచంద్రం, ఎస్ కృష్ణ ప్రసాద్, వీ కిరణ్ కుమార్, ఎంఏ షుకూర్, నర్సింహులు, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కార్యకర్తలకు గుర్తింపు లేదు

- చొప్పదండిలో సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల్లో ఓడిన వ్యక్తి హైదరాబాద్‌లో ప్లాట్లు ఎలా కొంటాడు
- బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్

చొప్పదండి, నవంబర్ 21: కాంగ్రెస్‌లో 25 సంవత్సరాలు పని చేసిన తనతో పాటు మిగిలిన కార్యకర్తలకు గుర్తింపు లేదని బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్ ఆరోపించారు. చొప్పదండిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిపల్లి సత్యం కాంగ్రెస్‌లో ఉంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ టికెట్లు అడిగారని, ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీకి మద్దతు తెలిపిన రాజకీయ బ్రోకర్ అని ఎద్దేవా చేశారు. సత్యం చేసిన అక్రమాలను త్వరలో బయటపెడుతానని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సుంకె రవిశంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో తిరగనివ్వమని స్పష్టం చేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 45వేలకు పైగా ఓట్లతో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం లక్షల రూపాయల విలువ చేసే కార్లు ఎలా కొనుగోలు చేస్తారని, హైదరాబాద్‌లో భూములు ఎలా కొంటాడని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్‌గౌడ్, నాయకులు యువరాజు, గాండ్ల లక్ష్మణ్, పెద్దెల్లి అనిల్, మావురం మహేశ్, చోటు, శేఖర్, నరేశ్‌రావన్, నితీశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్